# శుభోదయం



యం.డి.యసోద్దీన్

ఉన్నట్టుండి హఠాత్తుగా మెలకువ వచ్చింది. వాల్‌క్లాక్ వైపు చూసి అదిరిపడ్డాను. నిద్రమత్తంతా మంత్రం వేసినట్టు ఎగిరిపోయింది! సమయం ఆరు దాటి పది నిముషాలు అయింది!

దేవుడా... ఏమిటివాళ ఇంత మొద్దు నిద్ర పట్టేసింది అనుకుంటూ మంచం మీది నుంచి లేవబోయాను. కానీ లేవలేకపోయాను. అప్పుడు గమనించాను, ఆయన నన్ను వెనక నుంచి కౌగలించుకుని కదలనివ్వడం లేదు!

నా నడుం చుట్టూ తిరిగిన అతని చేతిని బలంగా పక్కకు తోసి, లేవబోయాను. ఆయన కళ్ళు తెరవకుండానే నా చేయిపట్టి లాగడంతో విసురుగా ఆయన ఒళ్ళోపడ్డాను.

అసలు ఇదంతా ఆయనగారి వల్లే! సరసాల వెల్లువలో మునిగి తేలేవరకూ నిద్రపోనివ్వరు. ఈయనగారేమో ఎనిమిది గంటల వరకు నిద్రపోతారు.

నా పరిస్థితి అలా కాదే. కోడి కూయక ముందే తలుపు తీయకపోతే ఇక ఆ రోజు మా అత్తగారి చేతిలో నా పని అయిపోయినట్టే! అవతల ఆమె నిద్ర లేచే ఉంటుంది, ఉదయాన్నే ఏం వినాల్సొస్తుందో?

బలవంతంగా ఆయన బారి నుంచి తప్పించుకుని భయంగా తలుపు తీశాను.

"ఏమ్మా... ఊరందరికీ తెల్లారి రెండు గంటలైతే నీకిప్పటికి తెల్లారిందా? ముసల్దాన్ని నేను లేవగా లేంది నువ్వు లేవలేవా? మొగుడు పక్కన పడుకుంటే అంత వళ్ళు తెలీకుండా నిద్రపట్టేస్తుందా?"

అత్తగారి సుప్రభాతంతోనే నేను రోజూ నా దిన కార్యాలను ప్రారంభిస్తుంటాను. ఆమె ఇంకా ఏదో వాగుతూనే ఉంది. ఇది రోజూ ఉండేదే అనుకుంటూ ఇంటి పనిలో పడ్డాను.

ఎందుకో హఠాత్తుగా నాకు మా అమ్మ గుర్తుకు వచ్చింది. నా పుట్టినిల్లు గుర్తుకు వచ్చింది. అక్కడ నేను ఇష్టమొచ్చినంతసేపు నిద్రపోయేదాన్ని. అక్కడ ఇలా సుప్రభాతాలు చెప్పేవారు లేకున్నా ఎప్పుడన్నా అమ్మ హెచ్చరించేది.

"ఇక్కడి అలవాట్లే రేపు అత్తగారింట్లోనూ వస్తాయి. నేను అమ్మను కనుక ఊరుకుంటున్నాను. అక్కడ అత్త ఎంత మాత్రం ఊరుకోదు. అందుకని ఇప్పటినుంచి ఉదయాన్నే లేవడం అలవాటు చేసుకో" అనేది.

కానీ అప్పుడు ఆమె మాటలు నా చెవికెక్కేవి కావు.

"ఎందుకే అమ్మాయికి ఇప్పటినుంచే అత్తగారి గురించి చెప్పి హడలగొడుతున్నావు? అక్కడెలాగో అది దాని ఇష్టానుసారం ఉండలేదు. ఇక్కడైనా దాన్ని స్వేచ్ఛగా ఉండనీ".

అంటూ నాన్నగారు వెనకేసుకొచ్చేవారు. నాన్నగారు చెప్పింది అక్షరాల నిజమని నాకిప్పుడు అనిపిస్తోంది. "పెళ్ళి" అనే రెండు పదాలతో స్త్రీ స్వేచ్ఛకు మూడు ముళ్ళు పడిపోతున్నాయి!

ఇక్కడ నవ్వు వచ్చినా నవ్వకూడదు!

ఏడుపు వచ్చినా ఏడ్వకూడదు!

ఇష్టమున్నా లేకున్నా వాళ్ళు తింటున్నదే మనమూ తినాలి!

వాళ్ళు చెప్పిన టయానికి మనం నిద్రపోవాలి!

లేవమన్నప్పుడు లేవాలి!

మనిష్టాన్ని వ్యక్తం చేస్తే వద్దంటారు!

వారిష్టాన్ని కాదంటే కోప్పడతారు!

దేవుడా... ఎందుకయ్యా ఆడవారంటే నీకంత కోపం?

పాలు మరిగిపోతుంటే ఆలోచనల నుంచి తేరుకుని, కాఫీ కలిపి ముందు అత్తగారికిచ్చి, తరువాత ఆడపడుచు శిరీషను నిద్రలేపి కాఫీ ఇచ్చి తరువాత ఆయనకోసం కాఫీ తీసుకుని బెడ్‌రూమ్‌లో కెళుతుంటే అత్తయ్య అరుస్తోంది.

"కాఫీలో ఇంత పంచదార కుమ్మరించావేమిటే? నీ బాబేమన్నా నెలకు రెండు బస్తాలు చక్కెర పంపిస్తున్నాడనుకున్నావా?"

నాకు చాలా బాధనిపించింది. ఆమె నన్ను ఏమన్నా ఫరవాలేదు. కానీ అనవసరంగా మా నాన్నగారిని ఇరికించడం దేనికి? అదీ ఏకవచనంతో! ఏడుపు వచ్చేసింది. నిభాయించుకుని ఆయన్ను లేపి కాఫీ అందించాను.

ఆయన కాఫీ త్రాగి కప్పు నా చేతికిస్తుంటే -

"ఏవండీ కాఫీలో పంచదార ఎక్కువైందా?" అడిగాను.

ఆయన నన్ను లాగి తన కౌగిలిలో బంధిస్తూ,

"నీ పెదాల తీపికంటే తక్కువే డియర్". అన్నారు.

తృప్తిగా నిట్టూర్చి ఆయన్ను అలాగే హత్తుకుపోయాను. అత్తగారు సుప్రభాతంతో నా మనసును గాయపరుస్తుంటే, ఈయన తన చిలిపి రాగాలతో నన్ను సేదతీర్చుతూ ఉంటారు.

"ఏమిటే లోపలకు వెళ్లినదానివి చచ్చిపోయావా?" అత్తగారి కేక విని ఆయన్ను తోసేసి తడబడుతూ బయటకు వచ్చాను.

"వాడు ఆఫీసుకు వెళ్ళనవసరం లేదనుకున్నావా? త్వరగా టిఫిన్ చేసి తగలడు".

నేను మౌనంగా వంటింట్లోకి వెళ్లి టిఫిన్ తయారుచేయడంలో నిమగ్నమైనాను.

ఇంతలో పక్కింటి పంకజం గారి గొంతు వినిపిస్తే, బయటకు తొంగి చూశాను.

"మా కోడలి పుట్టింటోళ్ళు చేయించి ఇచ్చారొదినా, నాల్గు సవర్లు. బాగుందా?" అంటూ ఏదో హారం చూపిస్తోంది.

పంకజంగారింట్లో ఏ కొత్త వస్తువు వచ్చినా వెంటనే వీధిలోని వారందరికీ చూపించి గొప్పలకు పోతుందామె. పుట్టింటికని వెళ్ళిన ఆమె కోడలు రాత్రి వచ్చినట్టు ఉంది. ఉదయాన్నే ఈమె ప్రత్యక్షం అయింది.

ఇక నాకు భయం పట్టుకుంది. మా నాన్న మా

## పాయసం పద్యాలు

### రెండు ముఖాలు!

మధురమనోజ్ఞ దృశ్యం
కమనీయ వర్ణ చిత్రం ఊహ!
శిశిర ఋతు వృక్షం
విసుగు పుట్టించే వర్షం వాస్తవం!

### భారతంలో కొన్ని దృశ్యాలు!

వేలిముద్రల దేశంలో-
ప్రజాస్వామ్యం 'జనానా' లోని కన్నెపిల్ల.
స్వేచ్ఛ 'పంజరంలోని పక్షి'
సౌభ్రాతృత్వం 'బోనులోని' పులి!


### మనసు

మనసు గుర్రానికి అవసరం కళ్ళెం
గట్టి రౌతు మనమైతే గమ్యానికి
పట్టువదిలేస్తే మురికికాలువలోకి...

### తెలుగోడు!

అగ్గిపుల్లలా వెలుగలేడు
కుక్కపిల్లలా ఎదురు తిరగలేడు
సబ్బుబిళ్ళలా మాత్రం
కరిగిపోతాడు!

- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి



పెళ్లిలో ఇస్తానన్న బంగారానికి మూడు సవర్లు తక్కువిచ్చాడు. మళ్ళీ డబ్బు చూసుకుని ఆ బంగారంతో గొలుసు చేయించి ఇస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు. మా పెళ్లై రెండేళ్ళు అయినా, ఆయన ఆర్థిక ఇబ్బందుల వల్ల గొలుసు విషయం వాయిదా వేస్తునే ఉన్నాడు.

అత్తయ్యకు గొలుసు విషయం గుర్తుకు వచ్చినప్పుడల్లా నన్ను, నాన్నగారినీ కలిపి తిడుతూనే ఉంది.

ఇప్పుడు పంకజంగారి వల్ల గొలుసు విషయం అత్తయ్యకు మళ్ళీ గుర్తుకు వచ్చి ఉంటుంది. ఇక ఈరోజు ఎన్ని వినాల్సొస్తుందోనని భయం పట్టుకుంది.

నేనూహించినట్టే టిఫిన్ తింటున్నప్పుడు అత్తయ్య గొలుసు విషయం కదిపింది.

"సాయంత్రం త్వరగా ఇంటికి వచ్చి నీ భార్యను వాళ్ళ పుట్టింట్లో వదిలేసిరా. పెళ్ళికి ఇస్తామన్న గొలుసు రెండేళ్ళు అవుతున్నా ఇంతవరకూ ఇవ్వలేదు. మనమిలాగే ఊరుకుంటే వాళ్ళూ ఊరుకుంటారు. అమ్మాయిని ఇచ్చినచోట ఇస్తామన్న వస్తువు ఇవ్వకపోతే అమ్మాయికి మాట వస్తుందన్న ఇంగితజ్ఞానం కూడా లేదు దీని కన్నవాళ్ళకు. ఏరా...! వింటున్నావా? అక్కడకు వెళ్లి వాళ్ళు చేసే అల్లుడి మర్యాదలకు కరిగిపోయి పళ్ళు చూపించి వచ్చేయకు. గొలుసు ఇస్తే తప్ప దీన్ని తీసుకెళ్ళనని గట్టిగా చెప్పిరా".

అంటూ అత్తయ్య ఆర్డరు వేసింది. ఆమె అంటే ఆయనకు భయమో, గౌరవమో తెలీదు. ఆమె ముందు పిల్లిలా మారిపోతారు...! ఈ విషయంలోనే ఆయన మీద కోపం వస్తోంది నాకు.

* * *

ఆ రోజు సాయంత్రం అత్తయ్యగారి మాట ప్రకారం ఆయనొచ్చి నన్ను మా పుట్టింట్లో వదిలి వెళ్ళాడు. ఆమె చెప్పినట్టు కఠినంగా కాకున్నా గొలుసు విషయం మాత్రం నాన్నగారికి గుర్తు చేసి వెళ్ళారు.

మరుసటిరోజు అమ్మ నాకు పేలు చూస్తూ అంది.

"మీ నాన్నగారు ఒక దగ్గర చీటి వేసి ఉన్నారు. రేపు నెలతో అది పూర్తై డబ్బులొస్తాయి కానీ నీ తమ్ముడు రేపు నెలలో ఎంసెట్ కోచింగ్‌లో చేరాలట! ఆ డబ్బు దానికి కట్టాలా లేక నీకు గొలుసు చేయించి ఇవ్వాలో అర్థం కాక ఆయన సతమతమవుతున్నారు".

"గొలుసుదేముందిలేమ్మా ఇప్పుడు కాకుంటే మరెప్పుడన్నా చేయించవచ్చు. ముందు తమ్ముడిని చదువుకోనివ్వు నా మూలంగా వాడి భవిష్యత్తును ఎందుకు పాడు చేస్తారు?"

"నీ మనసు నాకు తెలుసు తల్లీ! కానీ మీ అత్తగారు ఊరుకుంటారా?"

ఎటూ చెప్పలేని పరిస్థితి నాది! మౌనంగా ఉండిపోయాను.

* * *

ఆ సాయంత్రం నేను చెట్లకు నీళ్ళు పోస్తుంటే తమ్ముడొచ్చి-

"అక్కా నీకో ప్రెజంటేషను తెచ్చాను" అంటూ ఓ చిన్న బాక్స్ తెచ్చి నా చేతికిచ్చాడు. దాన్ని తెరిచిన నేను ఆశ్చర్యపోయాను. మిల మిల మెరుస్తున్న గొలుసు! దాన్ని చేతిలోకి తీసుకుని పరిశీలనగా చూస్తూ -

"నీ కెక్కడిదిరా ఇంత డబ్బు?" అనుమానంగా అడిగాను.

"అది ఎంత అనుకున్నావు? నూట యాభై రూపాయలు. బంగారంది కాదులే. రోల్డ్ గోల్డ్‌ది.

* * *

మరుసటి రోజు ఆయన నన్ను తీసుకెళ్ళడానికి వచ్చారు. నాన్నగారు ఆయన్తో చీటీ విషయం చెప్పి-

రేపు నెలలో తప్పకుండా గొలుసు డబ్బులు తెచ్చి ఇస్తాను మీ అమ్మగారికి ఎలాగో సర్ది చెప్పు బాబూ" అన్నారు.

ఆయన సరేనంటూ నన్ను తీసుకుని బయలుదేరారు. ఇక్కడేమో ఇలాగే అరిటారు. అక్కడ అమ్మ ముందు మాత్రం నోరు మెదపలేరు.

ఇల్లు సమీపిస్తుంటే నా గుండె దడదడలాడసాగింది.


ఇంట్లోకి అడుగుపెడుతూనే నన్ను నఖశిఖ పర్యంతం చూసిన అత్తయ్య -

"అబ్బా ఇన్నాళ్ళకు గొలుసుతో వచ్చావా తల్లీ!" అంది.

నేనాశ్చర్యపోయి నా మెడ వైపు చూశాను. అత్తయ్య చూస్తున్నది తమ్ముడు నాకు ప్రజెంట్ చేసిన రోల్డ్‌గోల్డ్ చైన్!

ఆయన ఇదేమి పట్టించుకోకుండా లోనికెళ్ళిపోయారు.

ఎక్కడికో వెళ్ళేదానికి ముస్తాబై బయటికొచ్చిన మా ఆడబిడ్డ శిరీష - "వదినా గొలుసు వచ్చేసిందా హమ్మయ్యా ఫ్రెండ్ పెళ్ళికి వెళ్ళాలి. మెడ బోసిగా ఉంది. ఎలాగా అనుకుంటున్నాను. దేవతలా



## అందలం

"స్టార్‌డమ్ ఉన్నప్పుడు అన్నీ సద్దుమణిగిపోతాయి. ఈ ప్రపంచానిక్కావలసింది డబ్బు, పొజిషను. ఈ రెండూ పదిలంగా కాపాడుకున్న వాళ్ళు ఎన్ని జారవిడుచుకున్నా ఏమీకాదు" అంటోంది కాజోల్. జారవిడుచుకోవటం అంటే 'శీలం' అని వేరే చెప్పాలా?

*(తను పొజిషన్లో వున్నప్పుడు ఇలాగే చేసిందా?)*



## మాలినీ మనోభావాలు

*నేను సెక్సీగా వుంటాను. అయితే నన్ను బిపాసాతో పోల్చడం నా కసహ్యం.*

*నాకు బాయ్‌ఫ్రెండ్స్ లేరు. ఎందుకంటే ఫ్రెండ్షిప్ అయ్యాక పెళ్ళి చేసుకుంటానన్న గట్స్ వున్న వాళ్ళు ఒక్కరూ లేరు. అటువంటి వాళ్ళు ఫ్రెండ్స్ ఎందుకవుతారు?*

*ఎంజాయ్‌మెంట్ అంటే మనసుకి సంబంధించింది. శరీరానికి సంబంధించింది కాదు.*

*(శరీరానికి సుఖం కావాలంటే ఏం చేస్తుందో!)*

ఎదురొచ్చావు వదినా... వదినా... గొలుసివ్వవూ?" అని గారాలుపోతూ అడిగింది.

నేను "అది... అది..." అంటూ నసుగుతుంటే అత్తయ్య కల్పించుకుని "అమ్మాయి ముచ్చటపడి అడుగుతోంది ఇవ్వు. రేపొచ్చి ఇచ్చేస్తుందిగా" అని గద్దించేసరికి నేను అప్రయత్నంగా గొలుసు తీసి శిరీషకు ఇచ్చేశాను.

ఆ రాత్రి ఆయన్తో అన్నాను "ఏవండీ తమ్ముడు నాకు ప్రజెంట్ చేసిన రోల్డ్‌గోల్డ్ గొలుసుని మీ అమ్మగారు బంగారందని భ్రమించి శిరీషకు ఇచ్చారు. ఇప్పుడేం చేద్దాం?"

ఆయన నన్ను దగ్గరగా తీసుకుంటూ "బంగారందే అనుకుంది కదా అనుకోని ఒక గండం గడిచింది. రేపు నెలలో మీ నాన్నగారు డబ్బు తెచ్చి ఇచ్చినపుడు అసలు విషయం చెబుదాము" అన్నాడు.

"అది కాదండీ ఈ విషయం అత్తయ్యకు తెలిస్తే ఇంకేమన్నా ఉందా? మావాళ్ళు మోసం చేశారని.." ఆ పై మాట్లాడలేకపోయాను. కన్నీళ్ళు ఉబికి వచ్చాయి.

"ఏ... పిచ్చామ్మాయి ఎందుకేడుస్తున్నావు?" అంటూ నన్ను ఆయన సముదాయిస్తూ-

"రేపొచ్చే ఆపదను తల్చుకుని ఇప్పటి ఆనందాన్ని వదులుకోవడం అవివేకం, ఇప్పుడు చెప్పినా కోప్పడుతుంది, అప్పుడు తెల్సినా కోప్పడుతుంది. ఆమె మనస్తత్వమంతే. వయసుతోపాటు చాదస్తమూ పెరుగుతోంది. మనం సర్దుకుపోవాల్సిందే తప్పదు" అన్నారు.

✳ ✳ ✳

మరుసటి రోజు ఒక అద్భుతం జరిగింది. అదేమిటో తరువాత చెబుతాను.

దాదాపు నెల నుంచి అత్తగారి సుప్రభాతం తగ్గిపోయింది. ఇది ప్రపంచపు ఎనిమిదో వింతే అనొచ్చు!

ఆ రోజు అత్తయ్య శిరీషా గుడికి వెళ్ళి ఉన్నారు. నేను వెళ్ళకూడదు. అందుకే ఇంట్లోనే ఉన్నాను. ఆ రోజు ఆదివారం కావడంతో ఆయన కూడా ఇంట్లోనే ఉన్నారు.

అప్పుడు నాన్నగారు వచ్చారు. నాన్నగారిని ఆనందంగా ఆహ్వానించి కూర్చోమని చెప్పి కాఫీ కలుపుకుని తెచ్చాను. నాన్నగారు కాఫీ త్రాగి -

"బాబూ అమ్మగారు ఎప్పుడొస్తారో ఏమిటో నేను అర్జంటుగా వెళ్ళాలి. లేదంటే బస్సు మిస్సవుతుంది. ఇంటికి చేరేటప్పటికి పొద్దుపోతుంది. అందుకని ఈ డబ్బు నేనిచ్చి వెళ్ళానని అమ్మగారికి ఇచ్చేయి బాబు".

అంటూ సంచిలో నుంచి డబ్బు తీసి ఆయన చేతికిచ్చారు. ఆయనో క్షణం ఆ డబ్బు వంకా నా వంకా చూసి, డబ్బు నాన్నగారికి తిరిగిచ్చేస్తూ-

"ఇవి మీ వద్దనే ఉంచండి మావయ్యా. సురేష్‌ని కాలేజీలో చేర్పించాలట కదా? మీ అమ్మాయి చెప్పింది. ముందు ఆ పని చూడండి" అన్నారు.

"అదికాదు బాబూ గొలుసూ..." అంటూ నాన్నగారు ఏదో చెప్పబోతే ఆయన మధ్యలోనే అడ్డుకుంటూ అన్నారు.

"మావయ్యగారు మీరిక గొలుసు విషయం మరచిపోండి. మనుషులు ఎలాంటి వారంటే మనకెవరన్నా వంద రూపాయలు బాకీ ఉంటే వాడు చావు బ్రతుకుల్లో ఉన్నా మన బాకీ తీర్చమంటూ అతన్ని వేధిస్తాము.

అదే మనం వేయి రూపాయలు పోగొట్టుకున్నా కొద్దిసేపు బాధపడి ఊరుకుంటాము, కాబట్టి మీరు నిర్భయంగా వెళ్లి సురేష్‌ను కోచింగ్‌లో చేర్పించండి మీ అమ్మాయి గురించి దిగులుపడొద్దు"

అంటూ నాన్నగారిని పంపించేసి నా వద్దకు వచ్చి ఫోజు పెట్టారు.

"చూశావా నీ సమస్యలను ఎలా తీర్చానో"

"పెద్ద బడాయిలేండి ఈ సమస్యను తీర్చింది మీరు కాదు శిరీష మెళ్ళో నుంచి గొలుసు కొట్టేసిన ఆచోరుడు".

"అవును సుమీ" అంటూ నవ్వేశారాయన.


ఇంతకూ ఆ రోజు జరిగిన అద్భుతం ఏమిటంటే పెళ్ళికంటూ వెళ్లిన శిరీష ఏడుస్తూ ఇంటికొచ్చింది ఎవరో తన గొలుసును కొట్టేశారని!

దొంగను, శిరీషను కలిపి అత్తయ్య నానా శాపనార్థాలు పెట్టింది.

"ఇది మన మంచికే జరిగింది. నువ్వేమి చెప్పకుండా ఊరుకో" అని ఆయన చెప్పడంతో నేను ఊరుకున్నాను. కానీ

ఆరోజు నుంచి అత్తయ్యలో మార్పు వచ్చింది. గిల్టీ ఫీలింగ్‌తో సుప్రభాతాన్ని క్రమంగా తగ్గించేసింది ఇక ప్రతి ఉదయం నాకు శుభోదయమే అయింది.

❋




## ఓటమి పాఠం

ఆ బంతి చూడు నేలను తాకి ఉక్రోషంతో
క్షణంలో ఎలా పైకెగురుతుందో
పరుగుల రాణికి గురువు నేర్పని
గుణింతాలెన్నో నేర్పిన
తొలి అడుగు తప్పటడుగే!
సమతూకం బోధించింది
సమాయత్తం చేయించింది పాఠమే
ఆ పాఠం చదవనీయకుండా
పాతాళానికేదో నన్ను పట్టి లాగేస్తోంది
చేతులు కట్టి మూల కూర్చోబెడుతోంది
అయినా సరే అతికష్టం మీద అక్షర మక్షరం కూడి కూడి
పాఠం చదవడం ప్రారంభించాను.
విద్యుక్త ధర్మం, దీక్ష, విజయగీతం దాని గూడుపట్టు
చంద్రుని చేరే తారక మంత్రం...
అబ్బో ఎన్ని ఉప శీర్షికలో
తృప్తి పుస్తకం మూశాను. పైకి లేచాను
అదిగో ఎదురుగా అల్లంత దూరాన
కనులు మిరుమిట్లు గొలిపే భానుమండలం
దానికీ నాకు మధ్య అంతకు వేయింతలుగా
తేజోభాసమైన కాంతి కిరణం

**- చిరమన వెంకట రమణయ్య**